హైదరాబాద్
10-01-2022

**గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు, రాష్ట్ర మంత్రి శ్రీ కె.తారక రామారావు గార్లకు నమస్కారం.**

విషయం : నల్లకుంట, కాచిగూడ పోలీసులు కింది పెద్దలను కాపాడడానికి మా ముద్ర కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయాలను సీజ్ చేసిన వైనం గురించి.

○○○

మహాశయులారా ! వై.యస్.రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక సందర్భంలో లోపల వున్న మాకు బయట ఏం జరుగుతున్నదో ఎలా తెలుస్తుంది ? అన్నారు. ఇదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర ప్రముఖులు వ్యవహరిస్తున్న తీరు మీకు తెలియడం లేదు. స్పెషల్ బ్రాంచ్ అధికారులు కొంతమందికి స్పెషల్‌గా సర్వీస్‌లు చేసే అధికారులుగా మారారు. నిఘా అధికారులనందే నిఘా లోపించింది. వాస్తవ విషయంలోకి వస్తే.. సెంట్రల్ కో-ఆపరేటివ్ యాక్ట్-2002 కింద కేంద్ర ప్రభుత్వ అనుమతితో 2017లో **ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్** ఏర్పడింది. నేను మానసికంగా బీజేపీ అభిమానిని ఆ పార్టీకి కార్యకర్తను అయినప్పటికీ... రాష్ట్రాల స్థాయిలో సరైన సంబంధ బాంధవ్యాలు కొనసాగించాలని నికార్చయిన ప్రజాస్వామ్యవాదిగా టి.ఆర్.ఎస్ నందలి అనేక మంది ప్రజా ప్రతినిధులతో కొంతమేర గౌరవ మర్యాదలతో వ్యవహరించి ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకు సాగాను. నాలుగు సంవత్సరాలు మా సొసైటీ కార్యకలాపాలు దేదీప్యమానంగా ఓ వెలుగు వెలిగాయి. ఐదవ సంవత్సరంలో.... 2021 మే లాక్‌డౌన్ నుంచి మా వ్యాపార కార్యకలాపాలు కరోనా కల్లోలంతో కుంటుపడ్డాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే జి.జైపాల్ యాదవ్ సొసైటీకి గౌరవ సలహాదారులుగా, వారి కుమార్తె జి.జ్యోతి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. పూర్వపు హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ప్రధాన న్యాయసలహాదారులుగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ మానవహక్కుల కమీషన్ అభివృద్ధి కార్యక్రమాలకు మా సొసైటీ నుంచి పది లక్షలు ఇచ్చాము. పంపకాల విషయంలో ఛైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్యకు, జ్యుడీషియల్ మెంబర్ ఎన్.ఆనందరావుకు విబేధాలు వచ్చాయి. నన్ను మానవహక్కుల కమీషన్‌కు ప్రచార సభ్యునిగా నియమించి ప్రోటోకాల్ లేకుండా డమ్మీని చేశారు. ఆత్మాభిమానం చంపుకోలేక రాజీనామా చేశాను. ఇలా వీరి నుంచి పది లక్షలు, జస్టిస్ చంద్రకుమార్ నుంచి ఇరవై లక్షలు, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కుటుంబం నుంచి ఐదు కోట్లు, ఋణాలు పొందిన కష్టమర్లనుంచి పది కోట్లు రావలసి వుంది. గతంలో సి.ఇ.ఓ.గా పనిచేసి రెండు కోట్లతో పరారైన ఎ.వెంకటేశ్వర్లు గురించి 2020 జూన్, జులై నెలలనందు కాచిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ అతని మీద కేసు రిజిష్టర్ చేయలేదు. ఈ విధంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల నుంచి, జోనల్ మేనేజర్ల నుంచి సరాసరిన పదికోట్ల వరకు రావలసి వుంది. ఈ వివరాలన్నీ నేను నల్లకుంట పోలీస్ అధికారులకు విచారణ సమయంలో మూడు రోజులు పూర్తిగా వివరించాను. చంద్రకుమార్, చంద్రయ్య, జైపాల్ యాదవ్‌లకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర ఆధారాలు దొంగలించి వారికి ఇవ్వడానికి నల్లకుంట సి.ఐ.మొగిలిచెర్ల రవి, కాచిగూడ సి.ఐ. హబీబుల్లాఖాన్ కోర్ట్ నుంచి సెర్చ్ వారెంట్ తెచ్చి మా రెండు కార్యాలయాలను సీజ్ చేశారు. ఈ విధంగా ఈ ముగ్గురు ప్రముఖులు, మరో యాభై మంది అవినీతి ఉద్యోగులు, మరో పదహారు మంది అవినీతి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వల్ల ఇప్పుడు రెండు వేల మంది ఉద్యోగులు బజారున పడ్డారు. వేలాదిమంది పెట్టుబడిదారులకు మేము కోట్లాది రూపాయలు ఇవ్వవలసి వుంది. మొత్తం సభ్యులకు, నిజాయితీ ఉద్యోగులకు మేము బకాయిలు చెల్లించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అయితే... సీజ్ చేసిన మా బ్యాంక్ అకౌంట్లు, కార్యాలయం నుంచి తీసుకున్న అనేక డాక్యుమెంట్లు మాకు అప్పగించడానికి తమరు పోలీస్ అధికారులకు మా కార్యాలయాలను మళ్లీ పునఃప్రారంభింపచేయడానికి ఆదేశాలు జారీ చేయాలని కోరడమైనది. పైన తెలిపిన ఇద్దరు సి.ఐ.లు ఆఫీస్‌ల నందలి మెటీరియల్‌ను సీజ్ చేసే సమయంలో సి.సి.కెమెరాలు ఆఫ్ చేసి నల్లకుంట కార్యాలయం నందలి కోటి రూపాయల నగదును దొంగలించారు. పంచనామా నివేదికనందు ఈ నగదు విషయం పొందుపరచలేదు.ఇప్పటికే ఈ విషయం మీద మేము న్యాయపోరాటం చేస్తున్నాము. చివరిగా తమ దృష్టికి తీసుకురావాలని ఈవిధంగా బహిరంగంగా ఇలా తెలియజేయడమైనది. తమ నుంచి వారం రోజుల్లోగా స్పందన రాని పక్షంలో ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేరుస్తూ... పైన తెలిపినవారిని నిందితులుగా పేర్కొంటూ ఉన్నత న్యాయస్థానాల నందు పిటీషన్లు వేసి సీబీఐ విచారణ కోసం అభ్యర్థించాలని భావించాము.

**భవదీయ**

T. R. D Naidu

**తిప్పినేని రామదాసప్పనాయుడు**

**ఛైర్మన్**

8498055695 (only SMS)

masdmscs1273@gmail.com


**Address :**

**Thippineni Ramadasappa Naidu**
15/A, 3-4-757/22, APHB Building,
Near Raghavendra Swamy Temple, Barkatpura,
Hyderabad, Telangana-500027.